3. బాలు డదుగో - వేల సూర్యుల - బోలు సద్గుణ - శీలుదు = బాల బాలికా - బాలవృద్ధుల నేల గల్గిన - నాధుడు ॥రారె॥

4. యూద వంశము - ను ద్ధరింప దా - వీదుపురమున - నుద్భవించె = సదమలంబగు - మదిని గొల్చిన - సర్వ జనులకు సార్వభౌముడు ॥రారె॥

- చెట్టి భానుమూర్తి

## 117 క్రిస్మసు వర్తమానము

రా - రేగుప్తి తా - ఏక

యేసునాధుని యోధులందరు వాసిగ నిటరండు - వేగమె - వాసిగ నిటరండు = భాసురముగ ప్రభు జన్మము బాడుచు - నాసతోడ రండు - వేగమె - యాసతోడ రండు ॥జే జయం॥

1. దూతలమాదిరి గాత్రము లెత్తుచు - గీతము బాడుండి - వేగమె - గీతము బాడుండి = దాతయౌ మన క్రీస్తుని నీతిని - ఖ్యాతిగ బలుకుండి - వేగమె ఖ్యాతిగ బలుకుండి ॥జే జయం॥

2. గొల్లలు ప్రభు కడకేగిన రీతిని - నెల్లరు నడువుండి - వేగమె - యెల్లరు నడువుండి = ఉల్లములందున సంతసించి ప్రభు - నెల్లెడ దెలుపుండి - వేగమె - యెల్లడ దెలుపుండి ॥జే జయం॥

3. జ్ఞానుల భంగిని మానవులందరు - కానుక లియ్యుండి - వేగమె - కానుక లియ్యుండి = మానవకోటికి రక్షణ భాగ్యము - దానము బొందుండి - వేగమె - దానము బొందుండి ॥జే జయం॥

4. మరియ రీతిగను మనసు లోపలను - మురియుచు నుండుండి - వేగమె కానుక లియ్యుండి = మానవకోటికి రక్షణ భాగ్యము - దానము బొందుండి - వేగమె - దానము బొందుండి ॥జే జయం॥

5. జయజయ శబ్దము జేయుచు ప్రభునకు - జయమని పాడుండి వేగమె - జయమని పాడుండి = జయజయ మంచును - జయ శబ్ధముతో జయముల నొందుండి - వేగమె - జయముల నొందుండి ॥జే జయం॥

- మత్తయి నమూయేలు



## 118 బాలయేసు దర్శనము

రా - జంఝూటి తా - ఆది

మేము వెళ్లిచూచినాము - స్వామి యేసుక్రీస్తును = ప్రేమ మ్రొక్కి వచ్చినాము - మా మనంబులలరగ ॥మేము॥

1. బేదలేము పురములోన - బీద కన్యమరియకుఁ = బేదగా సురూపుఁ దాల్చి - వెలసెఁ బశులపాకలో ॥మేము॥

2. జ్ఞానులమని గర్వపడక - దీనులమై నిత్యము = వాని ప్రేమ సకల ప్రజకు - మానక ప్రకటింతము ॥మేము॥

3. తద్దరిశనమందు మాకుఁ - బెద్ద మేలు గలిగెగా = హద్దులేని పాపమంత - రద్దుపరచబడెనుగా ॥మేము॥

4. మరణమెపుడో రేపొమాపో - మరియెపుడో మన మెరుగము = త్వరగా పోయి పరమగురుని - దరిశనంబుఁ జేతము ॥మేము॥

5. పరిశుద్ధాత్మ జన్మ మాకు - వరముగా నొసంగెను = పరమపురము మాకు హక్కు - పంచెదాను నిరతము ॥మేము॥

6. మాకు సర్వగర్వమణిగి - మంచి మార్గమబ్బెను = మాకు నీ సువార్తఁ జెప్ప మక్కువెంతోఁ గలిగెను ॥మేము॥

## 119 యేసు లోకమునకు వెలుగు

రా - ముఖారి తా - ఆది

లోకమంతట వెలుగు ప్రకాశించెను - యేసు జన్మించినపుడు = ఆకాశమునందు గొప్ప నక్షత్రంబు బుట్టినపుడు - లోకజ్ఞానులు గొల్లలు వెళ్లి లోక రక్షకుడేసుకు మ్రొక్కిరి ॥లో॥

1. నేను వెలుగై చీకటిలో వెలుగుచున్నాను - చీకటి దాని గ్రహింప లేదు = నేను లోకమునకు వెలుగై యున్నాను నను వెంబడించు - వాడు చీకటిలో నడువక జీవపువెలుగై యుండుడనె యేసు ॥లో॥

2. ఆ పట్టణములో వెలుగుటకు సూర్యుడైనను - చంద్రుడైన నక్కరలేదు = ఆ పట్టణములో దేవుని మహిమయే - ప్రకాశించుచున్నది యెపుడు - ఆ పట్టణమునకు దేవుని గొఱ్ఱెపిల్లయే దీపమై వెలుగుచుండు ॥లో॥